# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 02 సెప్టెంబర్ 2025




హెలిప్యాడ్ వద్ద సీఎంకు స్వాగతం పలుకుతున్న మంత్రులు జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



హెలిపాడ్ వద్ద సీఎంకు స్వాగతం తెలుపుతున్న జగన్మోహన్ రాజు

# మూడేళ్లలో గాలేరు నగరి ప్రాజెక్టు పూర్తి

- రాయచోటికి త్వరలో హంద్రీనీవా నీరు
- రాజంపేట అభివృద్ధి నా బాధ్యత
- మంచి నియోజకవర్గమే...అయితే మోసం చేసిన వారికే ఓటేశారు
- దమ్ముంటే వైసీపీ అసెంబ్లీలో చర్చకు సిద్ధం కావాలి
- బోయినపల్లి ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు



రాజంపేట ప్రజా వేదిక సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు





**రాజంపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

గాలేరు నగరి పథకం ద్వారా వచ్చేఏడాది కడపకు నీరు తీసుకొస్తాం. రాజంపేట, రైల్వే కోడూరుకు మూడేళ్లలో సాగునీరు అందిస్తాం. రాయచోటికి హంద్రీనీవా పథకం ద్వారా సాగునీరు అందిస్తాం. వాయల్పాడు, మదనపల్లితో పాటు చిత్తూరుకు కూడా హంద్రీనీవా నీరు ఇస్తాం. రాయలసీమ జిల్లాలకు సాగునీరు అందించవచ్చని ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు నిరూపించారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనలో భాగంగా అన్ని సాగునీటి ప్రాజెక్టులను రాయలసీమలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి అభివృద్ధి బాధ్యత తనకు వదిలేయాలని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే లేకపోయినా అసెంబ్లీ ఇన్చార్జిగా జగన్మోహన్రాజు నాయకత్వంలో అభివృద్ధి చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. రాజంపేట మంచి నియోజకవర్గమని అయితే కొన్ని కారణాలతో మోసం చేసిన వారికే ఓటు వేశారని, రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కొందరు అడిగిన డిమాండ్‌కు స్పందించి మాట్లాడారు. రాజంపేటలో గెలవలేదు, ఓట్లేసి రాయచోటిలో గెలిపించారు, వారికి న్యాయం చేయాలి కదా అన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై అందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. సోమవారం బోయినపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. కిడ్నీ పనిచేయక మంచానికే పరిమితమైన యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి ఆమెకు స్వయంగా పింఛను అందించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆమె భర్తకు విద్యుత్ ఆటో తీయిస్తామని హామీ ఇచ్చారు. దోబీ ఘాట్ వద్ద రజకులతో మాట్లాడారు. పి 4 కార్యక్రమంలో భాగంగా కింద పేదలను దత్తత తీసుకున్న ఎస్వీ రమణ, కావుటూరి లోకేష్, ఉద్దండం సుబ్రహ్మణ్యం లను అభినందించి వారికి జ్ఞాపకం అందజేశారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా ప్రజలతో మమేకమయ్యారు. అనంతరం ప్రజా వేదిక వద్ద జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ తెలుగు వారికి పెన్షన్ పరిచయం చేసింది ఎన్టీఆరే అని స్పష్టం చేశారు. తెలుగుదేశం హయాంలోనే పింఛన్ల సొమ్ము పదిరెట్లు పెంచామన్నారు. 30 ఏళ్లక్రితమే ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని.. ఏనాడూ విశ్రమించ లేదు కూటమి గెలిచాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. తప్పును నిలదీసే ధైర్యం ప్రజల్లో రావాలి. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నమన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...ఫేక్ ప్రచారం చేయడం కాదు...అసెంబ్లీకి వచ్చి వివిధ అంశాలపై చర్చించాలని రాజంపేట ప్రజావేదిక నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీకి సవాల్ విసిరారు. మొన్నటి వరకూ సిద్ధం, సిద్ధం అంటూ ఎగిరిపడిన 11 మంది వైసీపీ నేతలు అసెంబ్లీలో చర్చకు రావాలి. ఎవరు సంక్షేమం చేశారో, ఎవరు అభివృద్ధి చేశారో తేల్చు కుందాం. ఫేక్ ప్రచారాలతో ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరు. క్లైమోర్ మైన్లతో పేల్చినా చలించని నేను ఎవరికీ భయపడను. బాబాయ్ హత్య, డోర్ డెలివరీ రాజకీయాలు, కోడి కత్తి డ్రామాలు, గులక రాయి ఎపిసోడ్లు, పులివెందులఒంటిమిట్ట ఎన్నికలు ఇలా దేని పైనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. వాళ్లు రక్తం పారించిన సీమలో మేం నీరు పారించాం. సీమలో ఫ్యాక్షన్ మాట వినపడకుండా చేశాం. ఈ సెప్టెంబర్ నెల



సీఎంకు జ్ఞాపిక అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్

## ఫేక్ పార్టీ ఫేక్ పింఛన్లు

గత ప్రభుత్వంలో అవయవాలు సక్రమంగా ఉన్నవారికి కూడా పింఛన్లు మంజూరు చేశారు. వారి పార్టీ కార్యకర్తలకు ప్రజల సంపదను దోచిపెట్టారు. ప్రభుత్వ ధనం దోపిడీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలో వద్దో ప్రజలే చెప్పాలి. భర్త చనిపోతే భార్యకు పింఛను ఇవ్వని గత పాలకులు విమర్శలు చేస్తున్నారు. అర్హులకు మాత్రమే చెందాల్సిన సంక్షేమం.. అనర్హులకు ఇవ్వొచ్చా? వైసీపీ తీరును ప్రజలు గమనించాలి. తప్పును తప్పు అనే చెప్పే ధైర్యం ప్రజలకు రావాలి. మంచికి అండగా నిలబడాలి. అప్పుడే మాకు మరింత బలం చేకూరుతుంది. ప్రజలే నా బలం...బలగం. వారి కోసం మరింత సంక్షేమాన్ని అందిస్తాం.

## ప్రజలకు నిలదీసే స్వేచ్ఛను ఇచ్చాం

రాష్ట్ర పునర్నిర్మాణం కోసం బీజేపీ, జనసేనతో కలిసి పోటీ చేస్తే ప్రజలు చారిత్రాత్మక విజయం కట్టబెట్టారు. రాష్ట్ర విభజన తర్వాత కొన్ని ఇబ్బందులు వచ్చాయి. 2014, 19లో దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి మన రాష్ట్రంలో చేశాం. 2019 నుంచి గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఐదేళ్లూ ప్రజల మొహాల్లో నవ్వులు లేవు. ఏం మాట్లాడలేని పరిస్థితి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ఎమ్మెల్యేలు అయినా సరే...తప్పు చేశారని భావిస్తే...నిలదీయొచ్చు అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## రాళ్లసీమను రతనాల సీమ చేస్తున్నాం

రాళ్ల సీమగా మారుతుందనుకున్న రాయలసీమను రతనాలసీమ చేస్తున్నాం. సీమలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చాం. కరెంటు లేని పరిస్థితి నుంచి ఇంటిపైనే సౌర విద్యుత్ తయారు చేసే పరిస్థితి తెచ్చాం. పేదరికం నిర్మూలన కోసం వెలుగు తీసుకొచ్చాను. డ్వాక్రా, సాగునీటి , సహకార సంఘాలు ఏర్పాటు చేశాం. చెప్పినట్టే సీమకు కృష్ణా జలాలు తెచ్చాం. సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ అమలు చేస్తున్నాం. కియాతో అనంతపురం జిల్లా రూపురేఖలు మార్చేశాం. రాబోయే రోజుల్లో ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్ రంగాలకు సీమను హబ్ చేశాం. గోదావరి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి పోతుంటే సీమలో నీటి కోసం ఇబ్బందులు వస్తున్నాయి. వంశధార నుంచి గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం చేస్తాం." అని చంద్రబాబు వెల్లడించారు.

## జిల్లాల విభజన సమస్యను పరిష్కరిస్తాం

రాజంపేటను అభివృద్ధిలో ముందుకు తీసుకెళతాం. జిల్లాల విభజనలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని సరి చేస్తాం. రాజంపేట నియోజకవర్గం ప్రజలు ఎన్నికల్లో మాకు ఓటేయలేదు. కొన్ని కారణాల వల్ల రాజంపేట ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు రాలేదు. అయినప్పటికీ రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు. కూటమిని ఓడించారు. గెలిచిన వారిని చూసుకోవాలి. వారి సమస్యలు తీర్చాలి. అయినా రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టను... అభివృద్ధి చేస్తాను. 2014లో టీడీపీ ప్రభుత్వమే ఒంటిమిట్ట శ్రీరాముడి ఆలయాన్ని అభివృద్ధి చేసింది. రాజంపేటకు మెడికల్ కాలేజీ కావాలని అడిగారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటాం. ప్రజలు అందరికీ సంక్షేమం అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన చేస్తోంది. పీ4తో పేదరిక నిర్మూలన సాధ్యం చేసి చూపిస్తాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## దోబీ ఘాట్ సందర్శన... షెడ్లు నిర్మించాలని ఆదేశం

బోయనపల్లిలో దోబీ ఘాట్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై రజకులను అడిగి తెలుసుకున్నారు. దోబీ ఘాట్లలో షెడ్లు నిర్మించాలని రజకులు కోరగా తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే దోబీ ఘాట్‌కు సంబంధించి ఎలాంటి ఇబ్బందులున్నా... అధికారులకు తెలియచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ పి 4 కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పేదలను దత్తత తీసుకొని పథకానికి స్ఫూర్తిగా నిలిచామన్నారు. టిడిపి రాజంపేట అసెం బ్లీ ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబునాయుడు బాధ్యతలు స్వీకరించి నేటికి 30 సంవత్సరాలు అయిన శుభ సందర్భంగా రాజంపేట సభలో పాల్గొనడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నా రు. ప్రజలకు సేవ చేయడంలో ముఖ్యమంత్రి దేవుడు అన్నారు. అభివృద్ధికి చిరునామా చంద్రబాబు అని, రాజంపేట నియోజకవర్గ అభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. రాజంపేటకు కొత్త జాతీయ రహదారి రాబోతుందని, ఇప్పటికే ఉన్న జాతీయ రహదారికి ఆక్టివిటీకి రింగ్ రోడ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నేతలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రజా వేదికపై మాట్లాడుతున్న టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు



బోయినపల్లి ధోబి ఘాట్ వద్ద రజకుల సమస్యలు తెలుసుకుంటున్న సీఎం



సుమిత్రమ్మకు పింఛన్ అందజేస్తున్న ముఖ్యమంత్రి



పి 4 పథకం కింద దత్తత తీసుకున్న ఎస్వీ రమణను సన్మానిస్తున్న చంద్రబాబు



పేద కుటుంబానికి ఇల్లు కట్టించిన లోకేష్ కు జ్ఞాపిక అందజేస్తున్న సీఎం



సీఎంకు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

# కార్యకర్తల సంక్షేమమే ప్రథమ కర్తవ్యం

**ప్రజా దర్బార్ లో మాజీ సీఎం వైఎస్ జగన్**

**పులివెందుల, సెప్టెంబరు 1, ప్రభాత వార్త:**

కార్యకర్తల సంక్షేమమే నా ప్రథమ ధ్యేయమని ,కొద్ది రోజుల్లోనే ఆది బిటెక్ లను పూర్వ స్థితికి తెద్దాం అని త్వరలో మంచి రోజులు వస్తాయని ఎవరు అధైర్య పడవద్దు అని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ప్రజా దర్బార్ లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందులలో మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం బెంగళూరు నుంచి హెలికాప్టర్ ద్వారా పులివెందుల చేరుకొని వైసీపీ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ వ్యాప్తంగా వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు వాళ్ళ నుంచి విజ్ఞప్తులను స్వీకరించి మీ సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని, ప్రభుత్వం వినకపోతే పోరాటాలు చేసే దానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగిన నేనున్నానని వారికి భరోసా ఇచ్చారు. కూటమి నాయకులు దాడులకు ఎవరు భయపడకూడదని ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని వారికి సూచించారు. మంగళవారం ఉదయం తన తండ్రి వర్ధంతి సందర్భంగా ఇడుపుల పాయకు వెళ్లి వైఎస్ఆర్ సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించనున్నారు. అనంతరం పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. పులివెందుల కు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. భాకరాపురంలోని హెలిప్యాడ్ దగ్గర మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాషా , కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి , కడప నగర మేయర్ కే సురేష్ బాబు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గండికోట శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైయస్ మనోహర్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు పుష్పగుచ్చం, శాలువాలు లతో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున అభిమానులు సెల్ఫీల కోసం నిలబడ్డారు. ప్రతి ఒక్కరితో సెల్ఫీలు తీసుకోవడం జరిగింది.



సమస్యలు వింటున్న వైఎస్ జగన్

## నేడు మండలంలో మంత్రి నారా లోకేష్ పర్యటన

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**

కమలాపురం నియోజకవర్గంలో రాష్ట్ర మానవ వనరుల మరియు ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ శాఖామంత్రి నారా లోకేష్ ఈ నెల 2న మంగళవారం పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు సి.కె.దిన్నె మండలంలో సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభించడం జరుగుతుంది. 11.15 గంటలకు పెండ్లిమర్రి డిగ్రీ కాలేజీ ప్రారంభం, మధ్యాహ్నం 12.25 గంటలకు చింతకొమ్మదిన్నె మండలంలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ ప్రారంభోత్సవం జరుగుతుంది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు చింతకొమ్మదిన్నె మండలం కొలుములపల్లె టీడీపీ నాయకులతో సమావేశం పాల్గొంటారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు.

# ఇటుకల బట్టీల్లో బూడిదవుతున్న వృక్ష సంపద

**నేలకొరుగుతున్న భారీ వృక్షాలు**

**నిమ్మనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లె మండలంలోని ఇటుకల తయారీ దారులు భారీ వృక్షాలను ఇష్టారాజ్యంగా నరికి వేస్తున్నారు. పొలాలు, కొండలు, గుట్టల్లో ఉన్న వృక్షాలను నరికివేసి ఇటుకలను తయారు చేస్తున్నారు. రైతుల పొలాలు, గట్లులో ఉన్న కానుగ, వేప, నేరేడు, పచ్చారు, చింత వంటి రకాల చెట్లను కొని మట్టితో తయారు చేసిన ఇటుకలను కాల్చేందుకు వినియోగిస్తున్నారు. దీని వల్ల భారీగా వృక్ష సంపద అంతరించిపోతోంది. మండలంలో గత పదేళ్ళుగా భారీ వృక్షాల నుంచి చిన్నస్థాయి చెట్ల వరకు వీరి చేతిలో నేలకొరిగాయి. మామూలుగా ఇటుకలను కట్టెలతో కాకుండా వరి పొట్టు, చెనగపొట్టు, బొగ్గులతో తయారు చేయవచ్చు. వీటితో తయారు చేస్తే ఖర్చు ఎక్కవ అవుతుందని భావించిన ఇటుకలు తయారు చేసే యజమానులు తక్కువధరకు లభించే కట్టెలతో తయారు చేస్తున్నారు. ఒకప్పుడు రోడ్డు పక్కన, పొలాలు, గట్టు, కొండలు మధ్యన విస్తారంగా ఉండే చెట్లు కేవలం ఇటుకల తయారీ కోసమే నరికి వేశారు. గతంలో వంట చెరుకుకు ఎక్కువగా ఈ చెట్లను నరికివేస్తుండగా గ్యాస్ వినియోగంలోకి రాగానే కట్టెల వినియోగం తగ్గింది. అయితే ఇటుకల బట్టీదారులు చెట్లు నరికివేయడం వల అంతరించిపోతున్నాయి. ఇటుకల తయారీ వల్ల పచ్చదనం నశించిపోతోంది. కట్టెలతో కాకుండా పొట్టుతో కాల్చితే పచ్చదనం కాపాడుకునే అవకాశం ఉంటుంది. వాల్టా చట్టం ప్రకారం చెట్లను నరకకూడదు. ఒక వేళ నరకాలన్నా రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి ఉండాలి. రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండానే రహస్యంగా నరికివేస్తున్నారు. భారీ స్థాయిలో చెట్లు నరికివేయడం వల్ల వర్షాలు సక్రమంగా పడకపోవడం, ఎండలు ఎక్కువగా ఉండడం జరుగుతాయన్న విషయాన్ని మరిచిపోకూడదు.



ఇటుక బట్టీలో కాల్చడానికి ఉంచిన దుంగలు పాతచిత్రం







## యూరియా కోసం రైతుల ఇబ్బందులు

పీలేరు సెప్టెంబర్ 01 ప్రభాతవార్త ;

రైతులు తాము ఆరు కాలం కష్టపడి పండించిన పంటలను దక్కించుకోవడానికి అవసరమైన యూరియా తీవ్ర కొరత ఉండడంతో నానా పాట్లు పడుతున్నారు. గంటల తరబడి ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు గాస్తున్నారు. సోమవారం పీలేరు పట్టణంలోని శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపుకు యూరియా వచ్చిందని సమాచారం అందుకున్న రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పీలేరు తోపాటు చుట్టు పక్కల మండలాల నుంచి సైతం రైతులు యూరియా కోసం ఎగబడ్డారు. అయితే ఇదే అదునుగా భావించిన ఎరువుల దుకాణం డీలర్ యూరియా ధర పెంచేశాడు. యూరియా బస్తా ఎమ్మార్పీ ధర రూ.266 కాగా రూ. 300కు విక్రయించాడు. దీనికి తోడు యూరియా ఇవ్వాలంటే ఇతర మందులు కూడా కొనాల్సిందేనని మెలిక పెట్టారు. దీంతో చేసేది లేక రైతులు తమకు అవసరం లేకపోయినా ఇతర మందులు కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం రైతులకు కనీసం యూరియా కూడా అందుబాటులో ఉంచకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## పెన్షన్ పంపిణీలో పాల్గొన్న పిడి



మైదుకూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:

మండలంలోని వనిపెంట గ్రామములో పిడి డి.ఆర్.డి.ఏ రాజ్యలక్ష్మి పర్యటనలో 6 మంది పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీలో పాల్గొన్నారు. అనంతరం ఇత్తడి కళాకారుల తయారు చేయి వారితో మాట్లాడుతూ ముడి సరకు,మార్కెటింగ్ , ఉపాధి, టర్నోవర్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమములో ఏపీఎం జయరాజు, పిఎస్ ప్రతాప్, రసూల్, డబ్ల్యూ ఏ మరియు వివో ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన మధ్య ఘర్షణ

పీలేరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గణేష్ విగ్రహాల ఊరేగింపు సందర్భంగా టీడీపీ, జనసేన వర్గీయుల మధ్య తలెత్తిన ఘర్షణతో రెండు గ్రామాల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. వివరాలిలావున్నాయి. ఆదివారం రాత్రి పీలేరు పట్టణంలో గణేష్ విగ్రహాల ఊరేగింపు సందర్భంగా దొడ్డిపల్లె పంచాయతీ కొత్తపేటకు చెందిన జనసేన వర్గం. రెడ్డివారిపల్లెకు చెందిన టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. ఇరు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నారు. పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయడంతో సీఐ యుగంధర్ ఆయా గ్రామాల్లో సందర్శించి శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి రెండు గ్రామాల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు.

## డబ్బు కోసం హత్య

దువ్వూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:



మండల పరిధిలోని భీముని పాడు గ్రామంలో 10వేల రూపాయల బాకీ డబ్బు కోసం హత్య జరిగినట్లు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. దువ్వూరు మండలం భీముడిపాడు గ్రామంలోని నీళ్ల ట్యాంక్ వద్ద ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి భీమునిపాడు గ్రామానికి చెందిన జ్యేష్ఠాధి దివాకర్ సంగటి తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు నాగ దస్తగిరిలు స్నేహితులుగా ఉంటూ వచ్చారు. వీరిద్దరి మధ్య పదివేల రూపాయలు నాగ దస్తగిరి జ్యేష్ఠాధి దివాకర్ కు ఇచ్చాడు. ఆ డబ్బు తీసుకొని చెల్లించకపోవడంతో ఈరోజు మధ్య శనివారం రాత్రి వాగ్వివాదం జరిగింది. ఈ వాగ్వివాదంలో నాగ దస్తగిరి అక్కడే ఉన్న రాయిని తీసుకుని దివాకర్ తలకు కొట్టాడు. దీంతో దివాకర్ కు తీవ్ర రక్తం రాగా వెంటనే చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. జస్ట్ అది దివాకర్ 35 సంవత్సరాలు కేవలం బాకీ డబ్బు విషయంపై ఘర్షణ పడి హత్య గావించడం విశేషం. తల్లి జేష్ఠది మరియమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. సంఘటన స్థలాన్ని డిఎస్పి రాజేంద్రప్రసాద్ పరిశీలించారు.

## సీఎం తొలిసారి బాధ్యతలకు 30 ఏళ్లు

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తొలి బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి నారా చంద్రబాబు నాయుడు ఉభయ రాష్ట్రాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. విభజన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు. పులివెందుల లో జడ్పీటీసీ ఎన్నికలను 30 సంవత్సరాల తరువాత టిడిపి నిర్వహించిందని, కేవలం ప్రజాబలం లేకనే పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసి స్థానాలు వైసీపీ కోల్పోయిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాము నాయుడు, టప్పా మహబూబ్ బాష, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేద్దాం..

# చిరంజీవులుగా ఉందాం

- డిప్యూటీ హెచ్ఈవో మహ్మద్ రఫీ

కలికిరి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

నేత్రదానం చేద్దాం అమరజీవిగా ఉందామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహ్మద్ రఫీ అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా డీఎంహెచ్ఓ వారి ఆదేశాల మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ అంజలిదేవి అధ్యక్షతన మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు నేత్రదానం చేయవచ్చు. ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై మహ్మద్ రఫీ అవగాహన కల్పించారు. 1.2 మిలియన్ల మంది కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్నారని ప్రతి ఏటా 20వేల నుంచి 30వేల కొత్త కేసులు ఈ కార్నియల్ అంధత్వంతో నమోదు అవుతున్నాయన్నారు. ఈ కార్నియల్ అంధత్వానికి కారణాలు కార్నియాకు దెబ్బ లేదా గాయం, పోషకాహార లోపం, అంటువ్యాధులు, రసాయనిక చర్యల వల్ల జరుగు ప్రమాదాలు, జన్యుపరమైన జబ్బులు, ఆపరేషన్ తరువాత వచ్చే ఇన్ఫెక్షన్లు తదితర కారణాలు కావచ్చన్నారు. నేత్రదానం చేయుటకు సమీపంలో ఉన్న కంటి బ్యాంకు వారిని సంప్రదించాలన్నారు. నేత్రదానాన్ని కుటుంబ వారసత్వంగా పాటించి ఇద్దరి అంధులకు చూపునిద్దామన్నారు. అనంతరం నేత్రదాన అవగాహన ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంజలీదేవి, వైస్ ప్రిన్సిపల్ గులాబ్‌జాన్, అధ్యాపకులు, టీబీ పర్యవేక్షకులు నాగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



## వైభవంగా వినాయకుని నిమజ్జనం..

సుండుపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మాచి రెడ్డి గారి పల్లి గ్రామం కటారు ముదుకు నందు సోమవారం వినాయకుని నిమజ్జనం అంగ రంగ వైభవంగా జరిగింది. తుపాకుల నాగరాజా కుమారుడు తుపాకుల యశ్వంత్ కటారు ముదుకులో ఏర్పాటు చేసుకున్న వినాయక మండపం లోని గణేష్ లడ్డును 18,000వేల /రూ, వినాయక స్వామి దగ్గర ఉంచిన కలశం చెంబు కుప్పగిరి. శ్రీనివాసులు 3500 రూపాయలకు, అలాగే వినాయక స్వామి దగ్గర ఉంచిన ఉండీని కల్లూరి. గోపాల్ 2500రూపాయలకు, ఇంకా వినాయక స్వామి బొడ్డు దగ్గర అమర్చిన 20 రూపాయల బిల్లను కటారు. బంగారు నాయుడు 2000 రూపాయలకు, స్వామివారు ధరించిన పంచ, టవలు, చెరుకులు ఇవి మూడు కలిపి 2500 రూపాయలకు ఎనుగొండ. రెడ్డి బాబు నాయుడు వేలం పాటలో దక్కించు కున్నట్లు హిందూ బంధువులం శ్రీ రాముని సేవకులం కటారు. నర్సప్ప నాయుడు తెలియజేశారు.

## తరలుతున్నావా... ఓ.. బొజ్జ గణపయ్య...

రామసముద్రం సెప్టెంబర్ 1ప్రభాతవార్త



మండలం లోని కాప్పల్లె గ్రామపంచాయతీ గజ్జలవారి పల్లెలో కనులపండవుగా వినాయక నిమర్జనం జరిగింది. సోమవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన గణేష్ నిమిజ్జన యాత్ర సాయంత్రం వరకు సాగింది. మేళతాళాల నడుమ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు స్వామివారికి మంగళ హారతులు పట్టి కొబ్బరి కాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం యువతి యువకులు రంగులు చల్లుకుని కొలా హాలంగా జరుపుకున్నారు .కోవా కృష్ణమూర్తి ప్రసాదాలు అందజేశారు. గజ్జలవారిపల్లె గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు .నిమిజ్జనం వేడుకల్లో పాల్గొన్నా కోవాకృష్ణమూర్తి, విశ్వనాథ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, మనోహరాచారి, పవన్, శంకర, తదితరులు పాల్గొన్నారు. నిమర్జనంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ సిబ్బంది బందోబస్త్ నిర్వహించారు. సాయంత్రం చెరువులో స్వామి వారిని నిమర్జనం చేశారు.

## గాజుల వీధిలో అన్నదానం,ముగ్గులు పోటీలు.



చిట్వేలి, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:

వినాయకుని ఉత్సవాలలో భాగంగా చిట్వేలి గ్రామంలోని గాజుల వీధి నందు సోమవారం వినాయకుని విగ్రహం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర రెడ్డి ప్రారంభించారు. తాను మాట్లాడుతూ ఉత్సవ కమిటీ సభ్యులు క్రికెట్, ముగ్గుల పోటీ మరియు భారీ అన్నదానం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. వినాయకుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## అలసత్వాన్ని ప్రశ్నించాం

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



మున్సిపల్ చట్టం మేరకు ప్రతినెల నిర్వహించాల్సిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహణలో మున్సిపల్ కమిషనర్ అలసత్వాన్ని తాము ప్రశ్నించామని మున్సిపల్ వైస్ చైర్మెన్ సి. ఎస్. ఖాజా మోహిద్దీన్ తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాము కమిషనర్ ను ఎక్కడా అవినీతి పరుడని పేర్కొనలేదని, అనుభవం లేని వ్యక్తి అనలేదని ఆ అనుభవం ఉన్న వ్యక్తి కేవలం ప్రతి నెల కౌన్సిల్ అత్యవసర లేదా సాధారణ సమావేశం ఎందుకు నిర్వహించారనే ప్రశ్నించామని వివరించారు. ప్రొద్దుటూరు లో అభివృద్ధి జరగడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి విత్తనాలు పంపిణీ

కలికిరి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:



ఏపీ పశుసంవర్ధకశాఖ తరుపున మండలంలో గడ్డి విత్తనాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ గడ్డి విత్తనాలు ప్రతి రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని కలికిరి ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.కె.వెంకటముని నాయుడు తెలిపారు. గడ్డి విత్తనాలు కావాల్సిన రైతులు తమ ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, రేషన్ కార్డు రైతు సేవా కేంద్రంలో పశుసంవర్ధక సహాయకునికి సమర్పించి గడ్డి విత్తనాలు కొనవచ్చన్నారు. సోమవారం మేడికుర్తి, మర్రికుంటపల్లె, గుండ్లూరు, పత్తేగడ పంచాయతీల్లో రైతు సేవాకేంద్రాల్లో ఈ గడ్డి విత్తనాల పంపిణీ కార్యక్రమం సర్పంచుల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. మొక్కజొన్న 5 కిలోలు ప్రభుత్వ సబ్సిడీ రూ.255 పోను, రైతు తన వాటా కింద రూ.85 చెల్లించాలన్నారు. జొన్నలు 5 కిలోలు ప్రభుత్వ సబ్సిడీ రూ.345 పోను రైతు తన వాటా కింద రూ.115 చెల్లించాలి. అలసందలు 3 కిలోలకు ప్రభుత్వ సబ్సిడీ రూ.221, రైతు తన వాటటా కింద రూ.74 చెల్లించాలి. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డా.ఎం.కీర్తి, డా.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి, డా.గిరినాథ్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ విజయవంతం

కలికిరి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో సోమవారం ఎంపీడీవో భానుమూర్తిరావు పర్యవేక్షణలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతమైంది. కలికిరి పంచాయతీలో సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎంపీడీవో భానుమూర్తిరావు పర్యవేక్షించారు. మర్రికుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పంచాయతీలో పర్యటించి వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. పత్తేగడ పంచాయతీలో ఎంపీటీసీ కృష్ణయ్య, కొటాల గ్రామంలో టీడీపీ నాయకుడు వాసనూరి చల్లయ్య, గాజులబండ కురవపల్లెలో టీడీపీ నాయకులు ఒంబాల రెడ్డయ్య, గుండ్లూరు పంచాయతీలో సర్పంచ్ సైఫుల్లా, కలికిరి పంచాయతీలో టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, గిరిజనకాలనీలో కలికిరి మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాసవర్మ, కలికిరి మాదిగ పల్లెలో మార్కెట్ యార్డు డైరెక్టర్ రాంబాబులు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. మండలంలో 6951 మందికి గాను 6555 పింఛన్లు పంపిణీ చేసి 94 శాతం పింఛన్ల పంపిణీ చేయడంతో మండలంలో పింఛన్ల పంపిణీ విజయవంతం అయింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రారంభమైన ఎల్ఐసి బీమా వారోత్సవాలు..



కడప కార్పొరేషన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

బీమా రక్షణ, సంపద వృద్ధి, చిన్న పిల్లల చదువు, పెళ్లి భవిష్యత్ అవసరాలు, పెన్షన్ ఇలా వ్యక్తుల, కుటుంబాల అవసరాలకు తగ్గట్టు 33 రకాల పాలసీలను ఎల్ఐసి అందిస్తున్నదని కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె.ఆర్.వి. రవికుమార్ అన్నారు. కడప ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో ఆయన బీమా వారోత్సవాలు ప్రారంభిస్తూ మాట్లాడారు. బీమా మార్కెట్ లో 65.81 వాటాతో ఎల్ఐసి నంబర్ 1 స్థానంలో ఉందని అన్నారు. 99.98 డెత్ క్లెయిమ్ లు చెల్లిస్తూ ప్రపంచంలోనే నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. 2025 జనవరి 20న ఒకే రోజు 24 గంటలలో అత్యధికంగా 5,88,107 పాలసీలు సేకరించి గిన్నిస్ ప్రపంచ రికార్డు సృష్టించిందని అన్నారు. తొలుత ఆయన ఎల్ ఐ సి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనం చేసి బీమా వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. మార్కెటింగ్ మేనేజర్ పి. శ్యామ్ సుందర్ రావు.. మాట్లాడుతూ కడప డివిజన్ నవజీవన్ పాలసీ అమ్మకాల్లో జోన్ లో నంబర్ 1 స్థానంలో, అమృత బాల్ పాలసీ అమ్మకాల్లో దేశంలో నెంబర్ 1 స్థానంలో స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ బీమా వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఇతర మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, లక్ష్మీకాంతమ్మ, యూనియన్ల ప్రతినిధులు రఘునాథ రెడ్డి, కిరణ్, వీరయ్య, వెంకట కృష్ణ, రామాంజనేయులు, రఫీఖ్ ఖాన్, అధికారులు హరీంద్ర, రమేష్, బాబు పాల్గొన్నారు.

## ఘనంగా గణపయ్య నిమజ్జనాలు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు పట్టణ, మండల పరిధిలోని పలువురు వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకులు సోమవారం ఆరవ రోజు గణపయ్యకు నిమజ్జన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాల నడుమ రంగులు చల్లుకుంటూ ఆనందంగా స్వామి వారి పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. కాగా నిమజ్జనం నిర్వహించే కామనూరు బ్రిడ్జ్, అల్లాడుపల్లె కుందూ వద్ద పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## అన్నదానంలో పాల్గొన్న అతికారి

సిద్ధవటం సెప్టెంబర్1 ప్రభాతవార్త



మండలంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు మండలంలోని పాలకొండ రాయినిపల్లెలో సోమవారం గణనాథుడిని రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు టిడిపి రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఘనంగా సత్కరించారు మరియు మాధవరం 1 గ్రామపంచాయతీ లోని ఎస్ కే ఆర్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య ను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్ రాజంపేట గ్రామంలో వినాయకుని దర్శించుకుని గ్రామోత్సవంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య ఉప సర్పంచ్ హిదాహితుల్లా ఎన్నారై చంద్ర ఆడిటర్ శివానంద దేరంగుల శ్రీకాంత్ అవ్వరు రవిశంకర్ దాసరి వినోద్ జయ కృష్ణ సోమేష్ కూటమి నేతలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆర్థిక అక్షరాస్యతే జీవన ప్రగతికి నాంది




ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

సైబర్ నేరగాళ్ల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెడ్స్ కోఆర్డినేటర్ కె.ఉదయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం శ్రీరాములపేట గ్రామంలో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వుబ్యాంక్ వారి సౌజన్యంతో డిజిటల్ లావాదేవీలు సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు, పొదుపు సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలను అరికట్టాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఓటీపీలు షేర్ చేయడం కానీ, ఈకేవైసీ అనే ఫోన్ కాల్స్‌కు స్పందించవచ్చని ఆధార్ అప్‌డేట్, ఇతరత్రా అంటూ తెలియని వ్యక్తులు చేసే ఫోన్‌కాల్స్‌కు ఎటువంటి సమాచారం తెలియజేయకూడదని డిజిటల్ లావాదేవీలు ఎంతో అవసరం. తమ కుటుంబ సభ్యులకు తమ పిల్లలకు డిజిటల్ పేమెంట్ ద్వారా త్వరితగతిన డబ్బులు పంపించుకోవడం బ్యాలెన్స్ తెలుసుకోవడం, బ్యాంకుకు రాకుండా సమయాన్ని వృథా చేసుకోకుండా డిజిటల్ లావాదేవీల ద్వారా ప్రతి ఒక్కరూ ఆర్థిక లావాదేవీలు కొనసాగించడమే ఆర్థిక అక్షరాస్యతకు మూలమన్నారు. ఏటీఎం కార్డులు, మొబైల్ బ్యాంకింగ్ పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సైబర్ క్రైంకు గురైన వారికి 1930 ఫోన్ కాల్స్ శ్రీరామరక్ష లాంటిదన్నారు. ఈ సందర్భంగా సైబర్ క్రైంపై అవగాహన కల్పించే పోస్టర్లు విడుదల చేశారు. రాట సంస్థ కళాకారుల బృందం సైబర్ క్రైమ్స్‌పై తమ పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ జీవన్ సచివాలయ సర్వేయర్ లక్ష్మణ్, పొదుపు సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జనసేనలోకి వైకాపా మాజీ సర్పంచ్..

వేంపల్లె సెప్టెంబర్ 01 (ప్రభాత వార్త):



ఇడుపులపాయ వైకాపా మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి జనసేన పార్టీలో చేరారు. విశాఖపట్నంలో ఉన్న జనసేన నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇడుపులపాయ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి జనసేన కండువాను కప్పుకున్నారు. ఇడుపులపాయ పంచాయతీ పరిధిలో కాపు వర్గానికి చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. మాజీ సిఎం జగన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోని ఇడుపులపాయ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ చలపతి జనసేనలో చేరడంతో వైసీపీ పార్టీకి బీటలు పడ్డాయని పలువురు చర్చించుకుంటున్నారు . కాపు వర్గానికి చెందిన మరి కొందరు జనసేన పార్టీ లోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిస్తోంది . వైసీపీ ప్రభుత్వ పాలనలో స్థానిక నాయకుల కారణంగా అన్యాయం జరగడంతోనే జనసేన పార్టీలోకి చేరినట్లు మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి తెలిపారు. జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి తెలిపారు.

## చంద్రప్రభ వాహనంపై శ్రీరంగనాథ స్వామి

పులివెందుల , సెప్టెంబర్ 1, ప్రభాత వార్త:

పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజా ఉత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి భూదేవి సమతుడైన శ్రీ రంగనాథ స్వాముల వారికి ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అంతకుమునుపు స్వామివారి మూలవిరాట్కు ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కిడ్నీ దాతకు అభినందన సభ

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 1 ప్రభాత వార్త :



మైలవరం రిజర్వాయర్ కెనాల్ ప్రొద్దుటూరు సబ్ డివిజన్ కార్యాలయంలో లష్కర్ గా పనిచేస్తున్న ప్రసాద్ ఇటీవల తన కుమారుడు ప్రసన్న కుమార్ రెండు కిడ్నీలు పాడయ్యి ప్రాణాపాయ స్థితిలో వుండగా స్పందించి వెంటనే కిడ్నీ దానం చేశారు. దీంతో కుమారుడు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డాడు. తన జీవితం ముగింపు దశలో వుందని, తన కుమారుని జీవితం కోసం తానే స్వయంగా కిడ్నీ అందించానని లష్కర్ ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు ఎన్జీవో కార్యదర్శి రామసుబ్బయ్య ఆధ్వర్యంలో ఈఈ రమేష్, డిఈలు, ఏఈలు లలిత, శ్రావణి, హనుమా రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సాధిక్, రవి యలష్కర్ ప్రసాద్ ను అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యేని కలిసిన హరి



మాజీ ఎమ్మెల్యేలను కలిసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి

పీలేరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి ని వైఎస్ఆర్సిపి సిసిఎల్ రాష్ట్ర కార్యదర్శి హరి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రములో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజల మనసును పక్కదారి పట్టించి సీఎం చంద్రబాబు నాయుడు పాలను కొనసాగిస్తున్నాడు ఇది ఎంతవరకు సమంజసమని పత్రిక ద్వారా కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాను ఇకనైనా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని కోరుచున్నాను సూపర్ సెక్స్ పథకాలలో కేవలం తూతూ మంత్రంగా మూడు పథకాలు మాత్రమే అమలు చేసి మిగిలిన పథకాలు గాలికి వదిలేసినారు మీరు ఇచ్చిన పథకాల గురించి మేము ప్రజల తరఫున పోరాటాలు చేస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కక్షపూరత కేసులు పెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం పాలను కొనసాగిస్తూ ఉంది ఇది మంచి పద్ధతి కాదని ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పేద ప్రజల తరఫున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేస్తూ ఉంటుంది. ఎన్నికలకు ముందు సుగాలి ప్రీతి మరణాన్ని ఒక ఆయుధముల ఓట్లు కోసం వాడుకొని ఇప్పుడు ఉగాది గురించి తల్లికిచ్చిన మాట గురించి మాట్లాడకపోవడం పవన్ కళ్యాణ్ కుట్రపూరితమైన బుద్ధి బయటపడింది రాబోవు కాలములో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలియజేస్తున్నాను.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

చిట్వేలి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

స్థానిక మండల పరిధిలోని తిమ్మయ్యగారి పల్లి 132 కె వి సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల కారణంగా నేడు అనగా సెప్టెంబర్ 2 మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డిప్యూటీ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ మురళీధర్ రెడ్డి అన్నారు. సోమవారం తాను మాట్లాడుతూ చిట్వేలి టౌన్ మినహా, చిట్వేలి మరియు పెనగలూరు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. కుటుంబ, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు విషయాన్ని గమనించి సహకరించాలని డిఈఈ మురళీధర్ రెడ్డి కోరారు.

## ఆక్రమణ లు తొలగింపుకు శ్రీకారం



పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 1ప్రభాతవార్త:

పోరుమామిళ్ల మండలం లోని రంగ సముద్రం, గురప్పగారి పల్లిగిరినగర్,కమ్మవారిపల్లి గ్రామాలప్రజలు,రైతు లకు సాగునీటిని అందించేందుకు రంగసముద్రం గ్రామసమీపంలో దాదాపు 135 ఎకరాలు విస్తీర్ణంలో చెరువు నిర్మాణం జరిగింది. రైతులకు ఎంతో ఉపయోగపడుతున్న చెరు వును కొందరు రాజకీయాన్ని అడ్డు పెట్టుకుని ఆక్రమణలకు తెరలేపారు. ఇటీవల నీటి సంఘం చైర్మన్ గా ఎంపికైన చెరుకూరి వీరచెంద్రాయు డు ఆక్రమణ లు తొలగింపుకు తెలు గుదేశం పార్టీ ఇంచార్జి రితీష్ రెడ్డి, ముఖ్యమంత్రి మొదలుకొని తహ శీల్దార్ వరకు అర్జీలు పెట్టారు.దీంతో జిల్లాకలెక్టర్ స్పందించి లక్షా యాభై వేల రూపాయలు మంజూరు చేశారు. దీంతో సోమవారం తెలుగుదేశంపార్టీ నేతలుచెరుకూరి చెన్నరాయుడు, కృష్ణంపల్లి కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి,మల్లికార్జునరెడ్డి,రాజా,రామిరెడ్డి లు కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ తనకున్న దన,కండ,రాజకీయ బలా నికి,భూమాయలకుఅడ్డేవ్వరోస్తారని వచ్చి నాతట్టుకోగలరా,అనేధైర్యం తో యథేచ్ఛగా ఆక్రమించి భూము లు తయారు చేసి, పంటలు సాగుచే స్తున్న విషయాలను రంగసముద్రం చెరువు ఆయకట్టుచైర్మన్ చెరుకూరి వీరచెంద్రాయుడుజిల్లాకలెక్టర్,ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు, లోకేష్,రెవెన్యూ, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖ అధికారులు మంత్రులకు అనేకపర్యాయాలులెక్క లేనన్ని అర్జీలు సమర్పించారు. దీంతో కలెక్టర్ ఆక్రమణ ల తొలగిం పుకు ఆదేశాలు ఇచ్చారు దీంతో చైర్మన్ వీరచెంద్రాయుడు చెరువు చుట్టూ ట్రెంచింగ్ చేసేందుకు పను లు ప్రారంభించారు.

## డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలకు భారీ ఏర్పాట్లు

చిట్వేలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు చిట్వేలి దామోదర సంజీవయ్య ప్రాంగణం( ఆర్ కె కళ్యాణ మండపం) నందు భారీ ఏర్పాట్లు చేశారు. సోమవారం జరుగుతున్న ఏర్పాట్లను జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, మండల జనసేన నాయకులు మాదాసు నరసింహ పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కూడా చైర్మన్ ముక్కా రూపనందర్ రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పగడాల లక్ష్మీదేవి మరియు జిల్లా నియోజకవర్గ, స్థానిక,ముఖ్య అతిథులు హాజరవుతున్నారన్నారు. ఉదయం 9 గంటలకు రక్తదానం, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, పేదలకు కార్మికులకు వస్త్ర దానం తదితర కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు వారు తెలిపారు. కూటమి నాయకులు, జనసేన నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు. కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, తుపాకుల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ENDOWMENTS DEPARTMENT
Sri Ramalayam
Chennamrajupalli (V), Pendlimarri (M), Kadapa District
e-Procurement Tender
NIT.No. P/COE/444/2024, Dt:07.03.2024
E-Tenders are invited through the e-Procurement portal for Re-Construction of Temple. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.
Trustee

## విద్యా ఉద్యోగాలపై అవగాహన

రామాపురం సెప్టెంబర్ 01 ప్రభాతవార్త



భాస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ విద్యార్థుల కోసం జపాన్లోని ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాలపై సోమవారం స్థానిక బిట్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జపాన్లోని ప్రతిష్ఠాత్మక మైన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీలో సహాయక పరిశోధకుడిగా పని చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ.ఐ, రంగంలో నిష్ణాతులు అయిన శ్రీ యెర్రగొల్ల హరీష్ కుమాం పాల్గొన్నారు. జపాన్లో యం.ఎస్, చదవడం, ఉద్యోగాలను సంపాదించే ప్రక్రియపై విద్యార్థులకు హరీష్ కుమార్ అమూల్యమైన మార్గదర్శక సుచనలు ఇచ్చారు. ఈ విజయవంతమైన కార్యక్రమం ముగింపులో, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సి.ఎస్. రెడ్డి మరియు చైర్మన్ మన్నూరు భాస్కర్ యెర్రగొల్ల హరీష్ కుమార్ని గౌరవించారు. వారికి సంప్రదాయం ప్రకారం శాల్ మరియు స్మారకచిహ్నాం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇన్స్టిట్యూట్ బీటెక్ విద్యార్థులకు అందించిన అమూల్యమైన మద్దతు మరియు మార్గదర్శనకు కుమార్కి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

## జెవివి కడపజిల్లా నూతన కమిటీ ఏర్పాటు



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్1, ప్రభాత వార్త :

జనవిజ్ఞాన వేదిక కడపజిల్లా కమిటీని ప్రొద్దుటూరు నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయంలో జరిగిన మహాసభలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుర్రా రామారావు, రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు దేవదత్తం ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా షామీర్ భాష , ప్రధాన కార్యదర్శిగా శివరాం, సమత కన్వీనర్ గా రామసుబ్బమ్మ లను ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా బాలబయన్న, దేవదత్తం, వెంకటసుబ్బయ్య, వెంకటరామరాజు, రవూఫ్ భాష, పి. మహేష్ లను, కార్యదర్శులుగా రాజేష్, నరసింహారెడ్డి, ప్రసన్నకుమార్, డేవిడ్ రాజ్, ఖాసిం వల్లి, కిరణ్ కుమార్ లను, గౌరవ అధ్యక్షులుగా ప్రొ. వెంకటరామిరెడ్డి, డా. రాజావెంగళ్ రెడ్డి, రఘునాథరెడ్డి, గౌరవ సలహాదారులుగా కుమారస్వామిరెడ్డి, రామచంద్రారెడ్డి, గోపీనాథ్ రెడ్డి, గంగాధర్ రెడ్డి లతో పాటు కార్యవర్గ సభ్యులుగా పది మందిని, విద్య, ఆరోగ్యం, పర్యావరణం, సైన్స్ టెక్నాలజీ, యూత్, సాహిత్యం, సాంస్కృతిక సబ్ కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్య, ఆరోగ్యం, పర్యావరణ రంగాల్లో కృషిని పెంచుతామని, సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జిల్లా కార్యవర్గం అంతా కృషి చేస్తామని వివరించారు.

## గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

ముద్దనూరు. సెప్టెంబర్ 01. ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని కొత్త కొట్టాల వీధిలో శ్రీ గురు సాయి ట్రాన్స్పోర్ట్ అధినేత గుర్రప్ప, ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్వతీ పుత్రుడు విగ్నేశ్వరునికి ఐదు రోజులపాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, స్వామివారి సన్నిధిలో ఐదు రోజులపాటు భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం చేపట్టి సోమవారం నాడు వినాయకుడిని ఘనంగా పట్టణంలో మేళతాళాలతో బాణాసంచ పేలుస్తూ అనంతరం ఒకరికొకరు రంగులు వేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కనీసం రెండు డిఏలను ప్రకటించాలి

### రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు

బద్వేలు, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త



ఉద్యోగులకు ప్రభుత్వం బకాయిలు ఉన్న నాలుగు కరువు భత్యాలలో కనీసం రెండింటిని విడుదల చేయాలని నోబెల్ టీచర్స్ 2 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బద్వేల్ లో నోబెల్ టీచర్ అసోసియేషన్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ నుఈ రద్దుచేసి వెంటనే ఓపిఎస్ను ప్రకటించాలని ఈఈ 2విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శం కావాలని , రాష్ట్ర ప్రభుత్వం రెండు డీఏలను ప్రకటించాలని, పిఆర్సి కమిటీని ప్రకటించి ఉద్యోగులకు మేలు జరిగే విధంగా వ్యవహరించాలని కోరారు. జూన్ 2022 నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సంపాదిత సెలవు ఎన్ క్యాష్మెంట్ బకాయిలను వెంటనే విడుదలఈ చేయాలని ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశానికి విచ్చేసిన ముఖ్య నాయకులను ఈ ప్రాంతంలోని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. రాష్ట్రస్థాయి సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం రవిశంకర్, డి ప్రభాకర్, కే రవి, సివి రమణ, ఆనంద్, సుబ్బరాజా, పి మల్లికార్జున, హెచ్ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## 95 శాతం పెన్షన్లు పంపిణీ

తంబళ్లపల్లె సెప్టెంబర్ 1 ప్రభాతవార్త ః

మండలంలో సోమవారం వృద్ధులు, వికలాంగులు, వితంతు, ఒంటరి మహిళలు, పీహెచ్సీకి చెందిన 95 పెన్షన్లు పంపిణీ పూర్తయినట్లు ఎంపీడీవో థామస్ రాజా తెలిపారు. మండలంలోని 12 సచివాలయాల పరిధిలోని కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది గ్రామస్థాయిలో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీకి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మిగిలిన ఐదు శాతం పెన్షన్ల పంపిణీ మంగళవారం పూర్తి చేస్తామన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి సహకరించిన అధికార పార్టీ కూటమి నాయకులు, సచివాలయ ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## దండువారిపల్లె వినాయక లడ్డు రూ1,01000.

తంబళ్లపల్లె సెప్టెంబర్ 1 ప్రభాతవార్తః

మండలం ఎద్దులవారిపల్లె పంచాయతీ దండువారిపల్లెలో ఏర్పాటుచేసిన వినాయక స్వామి లడ్డు ప్రసాదం వేలం పాటలలో ఎన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో రూ 1,01000 లక్ష పలికింది. సోమవారం వినాయక స్వామి నిమజ్జనం కార్యక్రమం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక స్వామి వారి సన్నిధిలోని లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలు నిర్వహించగా గ్రామానికి చెందిన పలువురు పోటీలు పడగా కాంట్రాక్టర్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు దండువారిపల్లి రమణ వేలం పాటలలో పాల్గొని లడ్డును రూ1,01000 లక్ష కు దక్కించు కోవడంతో బిజెపి మండల అధ్యక్షుడు రమణ తో పాటు గ్రామస్తులు అభినందించారు. స్వామివారి లడ్డు ప్రసాదం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు రమణ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.



## 9 వ జాతీయ మహాసభలను జయప్రదం చెయ్యండి



ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్ బి 9 వ జాతీయ మహాసభలు కడప నగర వేదికగా సెప్టెంబర్ 12,13, 14 తేదీలలో జరగనున్నట్లు ఈ మహాసభలను విద్యార్థులు యువకులు, విద్యావంతులు మేధావులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని జాతీయ మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు పి.వి.సుందర రామరాజు, జయవర్ధన్ లు పిలుపునిచ్చారు. జాతీయ మహాసభలకు సంబంధించిన గోడ పత్రాలను సోమవారం కడప నగరంలోని ప్రకాష్ నగర్ సాంఘిక సంక్షేమ హాస్టల్నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు సగిలి రాజేంద్ర ప్రసాద్, అఖిల్,ప్రణయ్, కిరణ్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గణేశుడి లడ్డు వేలం పాటలో పోటాపోటీ

తొండూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



తొండూరు మండలం గంగాదేవిపల్లి గ్రామంలో జరిగిన గణేష్ లడ్డు వేలం పాట నువ్వా నేనా అన్నట్లుగా వేలంపాట సాగింది గత 20 సంవత్సరాలుగా వినాయక చవితి పండుగను నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వినాయకుని లడ్డూను దక్కించుకునేందుకు పలువురు పోటీలు పడ్డారు. ఈ గణేష్ లడ్డుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని గ్రామంలోని ప్రజలు వేలంపాటలో ఎక్కువమంది పాల్గొన్నారు ఈ వేలంపాట పోటీలో సారెడ్డి ఫ్యామిలీ(సారెడ్డి ప్రతాప్ రెడ్డి, సారెడ్డి గోవర్ధన్ రెడ్డి, సారెడ్డి గంగిరెడ్డి, సారెడ్డి మహేశ్వర్ రెడ్డి, సారెడ్డి వీరాంజనీయరెడ్డి)90000 వేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. వేలంపాటలో లడ్డూను దక్కించుకున్న వారిని గణేష్ ఉత్సవ కమిటీ వారు మంగళ వాయిద్యాలతో కోలాటం మధ్య వారి ఇంటి దగ్గరకు తీసుకు వెళ్లడం జరిగింది.

## భవిష్యతరాలకు మార్గదర్శి చంద్రబాబు నాయుడు

పెద్దమండెం నవంబర్ 1 ప్రభాతవార్త



భవిష్యత్తు భావితరాలకు ఒక దిక్సూచి లాంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు అని పెద్దమండెం తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకుడు బిటెక్ సుమన్ అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఇప్పటికి మొదటిసారి పదవీ బాధ్యతలు చేపట్టి ఇప్పటికి 30 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ కాలం లో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు ముందుచూపుతో భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచారు ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదులో హైటెక్ సిటీ నిరూపించి ఎంతోమందికి మార్గదర్శకులుగా నిలిచారు. ఐటీ శాఖ మంత్రిగా లోకేష్ సమయస్ఫూర్తితో పెట్టుబడులు పెట్టడానికి మార్గదర్శకాలు సూచించే ఎన్నో లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ఇతర దేశాల నుండి కంపెనీలను ఆహ్వానించడం జరిగిందన్నారు దీని ద్వారా రాష్ట్రంలో యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తే ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో తుళ్ళతూగతారని అన్నారు.

## వైభవంగా వినాయక నిమజ్జనం



లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట వాండ్లపల్లి మనిషా స్కూల్ నందు, పెట్రోల్ బంక్ కాలనీ, కొలిమి సాంబ కాలనీలలో పలు గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం సోమవారం వైభవంగా నిర్వ హించారు ఆరు రోజులపాటు పూజలందుకున్న విగ్రహాలను నిమజ్జ నానికి తరలించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీధుల్లో మేళ తాళాలు, డప్పుశబ్దాల మధ్య వినాయ కుడిని ఊరేగించారు. విగ్రహాల ముందు చిన్నపిల్లలు, యువకులు సంతోషాలతో డ్యాన్స చేశారు. పలు వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలు కోలాటాలు చెక్కభజనలు డీజే కార్యక్రమాన్ని భక్తులను ఎంతగానో ఆకట్టుకునే ఊరేగింపు కార్యక్రమం ప్రత్యేక నిగా ఉంచి ఎస్ఐ రవీంద్ర బాబు తన సిబ్బందితో పర్యవేక్షణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో చైతన్య రెడ్డి కొలిమి సాంబ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య

మదనపల్లెక్రైమ్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త.

మదనపల్లెలో ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మదనపల్లి చోటుచేసుకుంది. వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి నక్కలదిన్నె చుక్కలతండా కు చెందిన చంద్రశేఖర్ నాయక్ భార్య చంద్రకళ (27) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. పలు ఆసుపత్రిలో చికిత్సలు చేయించిన నయం కాలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబీకులు ఆమెను ఉరి నుంచి తప్పించి స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన డాక్టర్లు ఆమె అప్పటికే చనిపోయిందని నిర్ధారించారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గోడ కూలి విద్యార్థికి గాయాలు

మదనపల్లెక్రైమ్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి బాత్రూం గోడ కూలి గాయపడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. తంబళ్లపల్లె మండలం కొటాల గ్రామం ఎలపవారిపల్లెకు చెందిన గంగప్ప కుమారుడు భరత్ (15) గోపిదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. భరత్ మధ్యాహ్నా బోజన సమయంలో బాత్రూం కు వెళ్లగా గోడ కూలి కాలు విరిగింది. పాఠశాల విద్యార్థులందరూ నూతన బాత్రూం లను విని యోగిస్తుండగా భరత్ మాత్రం పాత బాత్రూంకు వెళ్లాడు. ఆ సమయంలో బాత్రూం గోడ కూలి భరత్ గాయపడ్డాడు. గాయపడిన భరత్ను మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు.

## రూ.58 వేలు పలికిన లడ్డు వేలంపాట

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



కడప నగరంలోని ఎర్రముక్కపల్లి బాల వికాస్ స్కూల్ సందులో 24వ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వద్ద ఉంచిన లడ్డు వేలంపాటలో రూ.58 వేలు పలికింది. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార్షికోత్సవంలో భాగంగా వినాయకునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. అన్నదానం చేశారు. అనంతరం స్వామి వారి లడ్డు వేలం పాటలో నిర్వహించగా ఫరీదా, యూసఫ్ కుటుంబ సభ్యులు రూ.58 వేలకు లడ్డున కైవసం చేసుకున్నారు.

## ఫించన్ల పంపిణీలో జిల్లాలో నిమ్మనపల్లె మొదటిస్థానం

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని పది గ్రామ పంచాయితీల్లో గల 153గ్రామాల్లో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల ద్వారా సెప్టెంబర్ 1న సోమవారం జరిగిన ఎన్టిఆర్ బరోసా ఫించన్లు ఇంటింటా పంపిణీ జరిగినట్లు ఎంపిడిఓ రమేష్బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలో 5061మంది ఫించన్దారులు ఉండగా సోమవారం ఒక్కరోజే మద్యాహ్నం 3గంటల వరకు 4792మందికి ఫించన్లు అందాయన్నారు. కాగా 94శాతం పించన్లు పంపిణీ చేసి జిల్లాలో మొదటి స్థానాన్ని దక్కించుకొన్నామన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఫించన్లు పంపిణీ చేసిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు:

ఒంటిమిట్ట సెప్టెంబర్ 01( ప్రభాతవార్త)



మండల కేంద్రమైన ఒంటిమిట్ట రామాలయం వద్ద వినాయక చవితి పర్వదిన సందర్భంగా తాత్కాలికంగా వినాయకుని విగ్రహాన్ని గ్రామస్తులు నెలకొల్పడం జరిగింది. నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు విశేషంగా పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా సోమవారం సాయంత్రం ఉత్సవ కమిటీ గ్రామంలోని ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి కింద మిక్సీ, రెండవ బహుమతి కింద నాన్ స్టిక్ కుక్కర్, మూడో బహుమతి కింద హాట్ బాక్స్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న మిగిలినవారికి టిఫిన్ క్యారియర్లు ఇవ్వడం జరిగింది. గ్రామంలోని మహిళలందరూ ముగ్గుల పోటీలలో పాల్గొని వీక్షిస్తున్న ప్రేక్షకులను ఉల్లాస పరచడం జరిగింది.

## గంజాయి పట్టివేత వ్యక్తిపై కేసు నమోదు.

ముద్దనూరు.సెప్టెంబర్ 01. ప్రభాతవార్త:

మండల పరిధిలోని కడప తాడిపత్రి ప్రధాన రహదారి తిమ్మాపురం గ్రామ సమీపంలోనీ రాజస్థాన్ డాబా సమీపం లో సోమవారం నాడు మధ్యప్రదేశ్ రాష్ట్ర,ధార్ జిల్లా ,నర్వాలి గ్రామనికి చెందిన గనపథ్ ధావర్ సుమారు రెండు కిలోల గంజాయి ఉన్నట్లు సీఐ దస్తగిరికి సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి వెళ్లి గంజాయిని స్వాధీన పరుచుకుని , ముద్దాయిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి జమ్మలమడుగు కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు సీఐ దస్తగిరి తెలిపారు.

## 26వ వార్డులో సామాజిక పింఛన్ల పంపిణీ

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 26వ వార్డులో స్థానిక టిడిపి నాయకులు తలారు రమేష్ కాచన శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా సోమవారం సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండే కాకుండా రెండు నెలలు ముందుగా పెంచిన రూ 4000 పింఛన్లను అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని అన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా అమలు చేశారని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తుంటే ప్రొద్దుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న నంద్యాల వరదరాజులరెడ్డి ఎమ్మెల్యేగా ఉండటం ప్రజల అదృష్టమని వారు కొనియాడారు.

## నిత్యావసర సరుకులు పంపిణి

మదనపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



మదనపల్లి మండలం కోళ్లపై పంచాయతీ అమ్మ చెరువు మిట్ట నందుగల వెలుగు సంస్థలో సోమవారం క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడినది. వెలుగు సంస్థ ప్రతి నెల 1 వ తారీఖున 10 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేస్తున్నారు. అందులో భాగంగానే ఈ నెల కూడా వారిని వెలుగు సంస్థ ఆవరణంలో సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి, సోషల్ వర్కర్ గీత, వార్డెన్ స్వీటీ, వెలుగు సిబ్బంది, మదనపల్లి, టిబిసి బృంది ప్రభాకర్, శాంతి, సుశీల, సునీత మరియు వనజకుమారి, క్షయ వ్యాధిగ్రస్థులు పాల్గొన్నారు.

## కోలాహలంగా సాగిన గణపతి శోభాయాత్ర



గాలివీడు, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త):

గణపతి నిమజ్జనోత్సవంలో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో కోలాహలంగా శోభాయాత్ర నిర్వహించారు. గణేష్ నవరాత్రుల్లో ఆరవ రోజైన సోమవారం నాడు పట్టణంలోని శెట్టివారిపల్లి, చిలకలూరిపేట, హైస్కూల్, టెంకాయచెట్ల బజారులో ఉన్న వినాయకులతో పాటు వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన భారీ విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. గేటు నాలుగు రోడ్ల కూడలి నుండి హైస్కూల్ మీదుగా బస్టాండు నాలుగు రోడ్ల కూడలి వరకు బాణసంచాతో డీజే పాటలు, కోలాటాలు, డప్పు వాయిద్యాల నడుమ చిన్న, పెద్ద, యువత కేరింతలు కొడుతూ ఉత్సాహం నృత్యాలు చేస్తూ బొజ్జ గణపయ్యను నిమజ్జనానికి సాగనంపారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

**రూ.96 వేలు ధర పలికిన రెండు లడ్డూలు:** పట్టణంలోని టెంకాయచెట్ల బజారులో ఏర్పాటు చనేసిన వినాయకుడి రెండు లడ్డూల ధర రూ.96,500 పలికింది. అందులో కంచుకొమ్మల నాగరాజు రూ.40 వేలకు ఒక లడ్డూను, కొబ్బర నాగేశ్వర రూ.56,500కు మరో లడ్డూను దక్కించుకున్నారు.

## నకిలీ మొక్కజొన్న విత్తనాలతో నష్టపోయిన రైతులు

ముద్దనూరు సెప్టెంబర్ 01. ప్రభాతవార్త:



మండల పరిధిలో నీ శెట్టి వారి పల్లి గ్రామానికి చెందిన రైతులు నకిలీ మొక్కజొన్న విత్తనాల వలన పూర్తిగా నష్టపోయామని సోమవారం ఏవో వెంకటకృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. తాడిపత్రి పట్టణంలోని విత్తన దుకాణంలో మొక్కజొన్న విత్తనాలును కొనుగోలు చేసి ఖరీఫ్ సీజన్లో 20 మంది రైతులు సుమారు 60 ఎకరాల మేర పంట సాగు చేసి పంట చేతికి వచ్చే సమయంలో నాసిరకం కంకి ఏర్పడిందని, నకిలీ విత్తనాలను విక్రయించడం వలన పూర్తిగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు విత్తన సంస్థపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేకూరాలని కోరారు.

## బాలుడు చేతికి తీవ్ర గాయాలు

ఓబులవారిపల్లి సెప్టెంబరు 1 ప్రభాతవార్త

ఓబులవారిపల్లి మండలం కొత్త మంగంపేట రెండో వీధిలో నివాసం ఉంటున్న వేపన చిన్నప్ప కుమారుడు వేపన రంజిత్ 12 వినాయక ఊరేగింపు నిమజ్జనంలో భాగంగా టపాకాయలు పేలుతుండగా ప్రమాదవశాత్తు టపాసులు చేతికి తీవ్రగాయం కావడంతో . ప్రథమశిక్షణ కోసం ఆసుపత్రికి తరలించిన అక్కడ వైద్యులు చికిత్స చేయించి చేయి తొలగించాలని ఆపరేషన్ చేయించి మణికట్టువరకు చేయని తొలగించారని కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో కూడా తండ్రి వేపన చిన్నప్పుకు రోడ్డు ప్రమాదం కాలు కూడా తొలగించారని ఒకే కుటుంబంలో ఇలా జరగను దురదృష్టకరమని ఎంతో బాధాకరమంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నిమజ్జనం విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## మదనపల్లెలో యూరియా సమస్య లేదు

### ఏఓ నవీన్కుమార్ రెడ్డి

మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



మదనపల్లె మండలంలో రైతులకు యూరియా సమస్య లేదంటూ వ్యవసాయశాఖ అధికారి నవీన్కుమార్రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన వ్యవసాయ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటి వరకు మదనపల్లె మండలంలో 160 టన్నులు యూరియాను రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులకు యూరియా ఎంత అవసరమో అంతవరకే ఇస్తున్నట్లు తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు సచివాలయాలు, వ్యవసాయ కార్యాలయాలను సంప్రదిస్తే యూరియాను రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. జూన్, జులై నెలలో వర్షాలు తక్కువగా ఉండడం వల్ల ఖరీఫ్ సాగు ఎక్కువగా కాలేదన్నారు. రైతులకు ఈ నెలాఖరులోపు ఉలవుల పంపిణీ చేసేందుకు ప్రభుత్వంకు నివేధిక పంపామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకాలను అర్హులైన రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఎరువుల దుకాణాల్లో కూడా రైతులకు నాణ్యమైన ఎరువులు పంపిణీ చేసేలా డీలర్లకు సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు.

## ఎన్సిసి విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంచుతుంది

### ఎన్సిసి కమాండింగ్ కల్నల్ యోనిష్



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

ఎన్సిసి విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వం, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్శిటి (మదనపల్లె ఇన్స్టూట్ఆఫ్ టెక్నాటజి అండ్ సైన్స్) నందు మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఎన్సిసి యొక్క ఉపయోగాలు, కేరీర్ డెవలప్మెంటుపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరులోని 35-ఆంధ్రా బెటాలియన్ ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్.వి.యోనిష్, అడ్మినిస్టేటీవ్ అధికారి లెఫ్టనెంట్ కల్నల్ లోకనాథంలు పాల్గొని పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎన్సిసిలో పాల్గొనడం వల్ల వ్యక్తిత్వ వికాసాన్ని పెంచడమే కాకుండా రక్షణ, కార్పోరేట్ రంగాల్లో గణనీయమైన కేరీర్ ప్రయోజనాలు అందిస్తున్నారు. బాధ్యతమైన పౌరులుగా, దేశ భవిష్యత్తు నాయకులుగా మారడానికి ఎన్సిసి ఒక మార్గంగా విద్యార్థులకు మంచి అవకాశం అన్నారు. సాంకేతికంగా సమర్థమైన సామాజికంగా బాధ్యతాయుతమైన ఇంజనీర్లను తయారు చేయాలనడానికి ఎన్సిసికార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించడానికి మిట్స్ యూనివర్శిటి ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథం, ఎన్సిసి నవీన్కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్బాషా తదితరులు పాల్గొన్నారు.

## దిల్షాద్కు డాక్టరేట్ ప్రధానం

మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :




అవార్డు అందుకొంటున్న దృశ్యం

సామాజిక సేవలో రాణించిన వేంపల్లి దిల్షాద్కు డాక్టరేట్ను ప్రధానం చేశారు. వర్డ్ కల్చరల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ ప్రముఖ సినీ హీరో దిలావార్ సింగ్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకొన్నారు. జిల్లాలోని కురబలకోటకు చెందిన వేంపల్లి దిల్షాద్కు ఈ అరుదైన గౌరవం లభించింది. సోషల్ సర్వీస్లో యాక్టీవ్గా ఉంటూ పలు సేవలు అందిస్తున్న దిల్షాద్కు ప్రతిష్ఠాత్మకమైన డాక్టరేట్ను అందజేసి ప్రాధాన్యత కల్పించారు. సోమవారం ఢిల్లీలోని సేజిసిద్దార్థ స్టార్ హోటల్లో వర్డ్ కల్చరల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ తరపున ఈ అవార్డును అందజేసి సన్మానించారు. దిల్షాద్ భర్త వేంపల్లి అషరఫ్ అఖిలభారత గోసంరక్షణ ఏపి అధ్యక్షులుగా ఉన్నారు. ఇద్దూరు సోషల్ సర్వీస్ పరంగా పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆమెను అభినందించారు. ఈ అవార్డు కార్యక్రమంలో అఖిలభారత గోసంరక్ష రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వేంపల్లి అషరఫ్ కూడా పాల్గొన్నారు.

## కురవంక సెక్రటరీని అభినందించిన సిఎం



సెక్రటరీని అభినందిస్తున్న ముఖ్యమంత్రి

మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం కురవంక గ్రామ పంచాయితీ సెక్రటరీ మణికుమార్ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. సోమవారం ముఖ్యమంత్రి రాజంపేటకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్బాషా గ్రామ పంచాయితీ సెక్రటరీని ముఖ్యమంత్రికి పరిచయం చేసి ఇటీవల సెక్రటరీ ఉత్తమ అవార్డు అందుకోవడంతో పాటు ఇటీవల చెత్త తయారుచేసే మిషన్ను సెక్రటరీ కనుగొనందుకు ముఖ్యమంత్రి ద్వారా ఆయనను అభినందింప చేశారు. గ్రామ పంచాయితీ సర్పంచ్ పసుపులేటి చలపతి సెక్రటరీ మణికుమార్ను ప్రత్యేకంగా అభినందించారు.

## బసవి రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన రితేష్

బద్వేలు, సెప్టెంబర్1 , ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గ జనసేన నాయకులు బసవి రమేష్ ఇటీవల బ్రెయిన్ డెడ్ ఈ తో మరణించిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న యువనేత బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి సోమవారం బద్వేల్ మున్సిపాలిటీలోని శ్రీకృష్ణదేవరాయలు నగర్ 4 వీధి లోగల వారి స్వగృ హానికి చేరుకుని మృతుని కుటుంబానికి ఈప్రగాఢ సానుభూతి తెలియజేసారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధికి పాటుపడిన రమేష్ ప్రతి ఒక్కరికి సుపరిచితుడేనని తెలిపారు. ఎంతోమంది ని కూటమి ప్రభుత్వం వైపు ఆకర్షితులను చేయడంలో రమేష్ సఫలమయ్యా రన్నారు. ఆయన ఆకస్మిక మృతి ఎంత బాధాకరమన్నారు. అతని ఈకుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీ డీ పీ పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, జనసేన నాయకులు తుడిమెళ్ళ మురళి, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, లకిడి విజయ్ ,మస్తాన్ బాబు, కొర్రపాటి సురేంద్ర, చిన్ని సుబ్బారావు, దద్దం నాగార్జున పాల్గొన్నారు



# సూపర్‌సిక్స్ పథకాలతో పేద ప్రజల్లో వెలుగు

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**
సూపర్‌సిక్స్ పథకాలతో పేద ప్రజల్లో వెలుగు నింపుతోందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం పట్టణంలో ఎన్‌టిఆర్ బరోసా పెన్షన్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద ప్రజల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పేరుతో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇప్పటికే పేదలకు ఎన్‌టిఆర్ పెన్షన్‌లతో పాటు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, శ్రీశక్తి పథకం పేరుతో మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రాయలసీమ ప్రాంతంలో హంద్రీ-నీవా జలాలకు జలహారతి ఇవ్వడం జరిగిందన్నారు. హంద్రీ-నీవా జలాలతో మదనపల్లె రెవెన్యూ డివిజన్ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి ఎనలేని కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు మోడెం సిద్దప్ప, రామిశెట్టి రత్నమయ్య, క్రిష్ణ, కేశవ, నవీన్‌చౌదరి, రామ్మూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా మోతాదు...మించుతున్నారు...

### భూసారం దెబ్బతింటుందంటున్న నిపుణులు

**రామసముద్రం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**
రామసముద్రం ప్రాంతాల్లోని రైతులు యూరియా వినియోగం భారీగా పెరిగింది. వ్యవసాయ నిపుణులు చేసిన సర్వేలో ఈ విషయం బయటపడింది. రైతులు త్వరగా వరి పెరిగేందుకు యూరనియాను ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీని వల్ల భూముల్లో భూసారం దెబ్బతినడంతో పాటు పురుగులు ఆశిస్తున్నాయని వ్యవసాయ నిపుణులు, అదికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని రైతులను కోరుతున్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయిల్లో పంటల విస్తీర్ణంగా బాగా పెరిగింది. మండలంలో ఈ ఏడాది పంటలు ఎక్కువగా వేశారు. ఈ పంటల కోసం రైతులు ఎరువులను ఎక్కువగా వినియోగించారు. సగటు వినియోగం కన్నా ఎక్కువగా వినియోగిస్తున్నారు. పంటలు త్వరగా పెరగాలని, దిగుబడి ఎక్కువ రావాలని వీటిని వినియోగిస్తున్నారు. పంటలు బాగా పెరుగుతుండడం వల్ల వ్యవసాయ నిపుణులు పంటలను మండలంలోని పలు పంటలను పరిశీలించారు. ఎరువులు, పురుగు ల మందుల వినియోగాన్ని కూడా పరిశీలించారు. ఎరువుల మోతాదుకు మించి పంటలకు వేస్తే భూసారం దెబ్బతింటుందని మళ్ళీ పంటలు వేస్తే దిగుబడి రాదని నిపుణులు తెలుపుతున్నారు. మండలంలో ఎరువులు, పురుగుల మందులు వినియోగించడం వల్ల దిగుబడి రాకపోగా రైతులపై అదనపు భారం పడుతుందంటున్నారు. ఇదే రకంగా ఎరువులు వేయడంతో పంటలు దెబ్బతినడంతో పాటు పురుగుల ఆశిస్తాయని తెలిపారు. వరి పంటలతోపాటు మరి కొందరు రైతులు మొక్కజొన్న పసుపు, జొన్న, సజ్జ, రాగి పం టలతోపాటు ఇతర పంటలను వేశారు. వరిసాగు చేస్తున్న రైతులు కాంప్లెక్స్ ఎరువుతో



యూరియా చల్లుతున్న రైతు

పాటు ఎకరాకు మూడు బస్తాల యూరియాను వాడుతున్నారు. ప్రతి పం టకు దాదాపు నాలుగు బస్తాల ఎరువులను వేస్తున్నారు. వరిపంటకు ఒక బస్తా కాంప్లెక్స్ ఎరువుతో పాటు రెండు బస్తాల యూరియా సరిపోతుందని వ్యవసాయ అధికారులు చేప్పుకొస్తున్నారు. వరికే కాకుండా ఇతర పంటలకు కూడా యూరియాను అధిక మోతాదుల్లో వినియోగిస్తున్నారు. సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఏదిఏమైనా పంటలు బాగా పండాలని, కాపు బాగా రావాలన్న ఉద్దేశ్యంతో యూరియాను అధికంగా వాడుతున్నారు. ఇలాంటి రైతులకు సంబంధిత అధికారులు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా బద్వేల్ మండలం సురేంద్ర నగర్లో సీనియర్ తెలుగుదేశం నాయకుడు నరసింహులు నాయుడు ఆధ్వర్యంలో జరిగినది

# కార్యాలయ ఫిమేల్ లాయర్ల పిర్యాదులకు ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాజ్‌మెంట్ ఆఫ్ వుమన్ యాక్ట్ వర్తించదు

### (బాంబే హైకోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, సెప్టెంబరు 01 ప్రభాతవార్త :**
కార్యాలయాలలో మహిళల లైంగిక వేధింపులు నివారణ నిషేధము మరియు పరిష్కార చట్టం-2013 (పోష్ చట్టం) నిబంధనలు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లేదా బార్ కౌన్సిల్ ఆఫ్ మహారాష్ట్ర అండ్ గోవాలోని మహిళా న్యాయవాదులు ఇతర న్యాయవాదులపై దాఖలు చేసిన పిర్యాదులకు వర్తించవని బాంబే హైకోర్టు ఓ తీర్పును వెలువరించింది. వారి మధ్య ఉద్యోగి-యజమాని అను సంబంధం లేదని కూడా స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే మరియు జస్టిస్ సందీప్ మార్నేలతో కూడిన డివిజన్ బెంచ్ ఈ వ్యవహారాన్ని విచారించి ఉద్యోగి-యజమాని సంబంధం ఉన్నపుడు 2013 చట్టంలోని నిబంధనలు వర్తిస్తాయని న్యాయవాదులు మరియు బిసిఐ లేదా బిసిఎంజి విషయంలో అది కుదరదని బిసిఐ లేదా బిసిఎంజి రెండూ న్యాయవాదుల యజమానులు కాలేరని, కాబట్టి అలాంటి సంబంధమే లేదని, అందువల్ల 2013 చట్టంలోని నిబంధనలు మహిళా న్యాయవాదులు దాఖలు చేసిన పిర్యాదులకు వర్తించవని ధర్మాసనం ఉత్తర్వులను జారీ చేసింది. అదే విధంగా పోష్ చట్టంలోని నిబంధనలు బిసిఐ బిసిఎంజిలలో పనిచేసే ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తాయని బెంచ్ స్పష్టం చేసింది. మహిళా న్యాయవాదులతో తోటి పురుష సహచరులు చేసే ఏ రకమైన దుష్ప్రవర్తనకైనా న్యాయవాదుల చట్టంలోని నిబంధనలు సరిపోతాయని ధర్మాసనం సుస్పష్టం చేసింది. న్యాయవాదుల చట్టంలోని సెక్షన్-35 ప్రకారం న్యాయవాదుల వృత్తి పరమైన లేదా ఇతర దుష్ప్రవర్తనలపై చర్యలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుందని వృత్తి పరమైన లేదా ఇతర దుష్ప్రవర్తనలకు దారి తీసే ఏవైనా వేధింపులపై పిర్యాదు దాఖలు చేయడానికి మహిళా న్యాయవాదులకు అందుబాటులో ఉన్న పరిష్కారం ఇది అని కూడా ధర్మాసనం సవివరంగా వివరించింది. లైంగిక వేధింపులపై దాఖలు చేసిన పిర్యాదులపై 2013 చట్టంలోని నిబంధనలను ఉపయోగించాలని వాదిస్తూ యుఎన్ఎస్ మహిళా న్యాయ సంఘం దాఖలు చేసిన పిల్‌ను ధర్మాసనం ఈ సందర్భంగా విచారించి కొట్టివేసింది. 2017 లో దాఖలు చేసిన ఈ పిల్ న్యాయవాదులపై లైంగిక వేధింపుల పిర్యాదులను పరిష్కరించడానికి శాశ్వత యంత్రాంగాలను ఏర్పాటు చేయాలని కోరింది. విచారణ అనంతరం ధర్మాసనం ఈ పిల్‌ను కొట్టివేసింది. (యుఎన్ఎస్ ఉమెన్ లీగల్ అసోసియేషన్ ఎదిరి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా-2025 ఎస్‌సిసి ఆన్‌లైన్ బిఓఎం 2647 డిసైడెడ్ ఆన్ 07-7-2025).

# పెరటి కూరగాయలు, ఆకుకూరల వినియోగంతో ఎంతో ఆరోగ్యం



పెరటి తోటల పెంపకం పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**పీలేరు సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:**
రసాయనిక ఎరువులు వినియోగించని పెరటి కూరగాయలు ఆకుకూరలతో ఎంతో ఆరోగ్యమని ఉద్యాన శాఖ అధికారి సుకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం పీలేరు మండలం, ఒంటిల్లు గ్రామంలో చిన్నగొట్టిగల్లు బ్లాక్ ఆత్మ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళా రైతులకు పెరటి తోటల పెంపకంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వనరుల నిపుణులుగా హాజరైన పీలేరు మడల ఉద్యాన అధికారి మాట్లాడుతూ పెరటితోటల పెంపకం ద్వారా కలిగే ప్రయోజనాలను, ఎరువులు, పురుగు మందుల వాడకంలేని, కలుషితం కాని ఆరోగ్యకరమైన ఆహారాన్ని కుటుంబ సభ్యులు అందరూ తినవచ్చని తెలిపారు. ప్రస్తుత కాలంలో విపరీతంగా ఎరువులు, పురుగు మందులు వాడి పండించిన కూరగాయలు, ఇతర ఉత్పత్తులను వినియోగించడం ద్వారా మానవుడు పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడన్నారు. ఆత్మ బిటిఎం జ్యోత్స్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా పెరటి తోటల పెంపకాన్ని చేపట్టడం ద్వారా సాంఘిక బాధ్యత పెరిగి, ఆరోగ్యవంతమైన కూరగాయలు, ఇతర ఉత్పత్తులను పండించి అనారోగ్యాల స్వస్తి చెప్పవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకు కూరలు, తీగ జాతి, బెండ, ముల్లంగి, గోరుచిక్కుడు, నేల చిక్కుడు రకాల విత్తనాల మినీ కిట్స్ 50 మంది రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో రైతులు, వెలుగు సీసీ చంద్రకళ పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీరామ ఎత్తిపోతల పథకం పూర్తికి చర్యలు తీసుకోవాలని సీఎంకు వినతి

**రాజంపేట, సెప్టెంబర్1 ప్రభాతవార్త:**
ఒంటిమిట్ట చెరువుకు శాశ్వత ప్రాతిపదిక పైన ఒంటిమిట్ట చెరువు పంపింగ్ హౌస్ నుండి కోటపాడు కనుమ వరకు ఇనుప గొట్టాల ద్వారా నీరు అందించేందుకుగాను వెంటనే 11 కోట్ల రూపాయలు మొత్తాన్ని మంజూరు చేయించి రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకటరసయ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు విజ్ఞప్తి చేశారు. ఈ రబీ సీజన్ కు ఒంటిమిట్ట చెరువుకు నీరు నింపాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును బోయినపల్లె హెలిప్యాడ్ వద్ద వెంకట నరసయ్య వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఏడది ఏప్రిల్ 12 తారీఖున ఒంటిమిట్ట బ్రహ్మోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కి ప్రజలు చేసుకున్న విజ్ఞప్తి మేరకు టీటీడీ బోర్డు ద్వారా శాశ్వత ప్రాతిపదికపై ఒంటిమిట్ట చెరువుకు ఇనుప గొట్టాల నిర్మాణం చేపట్టి ఒంటిమిట్ట మండలంలో రైతాంగాన్ని ఆదుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగింది.ఈ మేరకు తగిన నిధులు కేటాయించాలంటూ టిటిడి వారికి ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగింది. సీఎం ఆదేశాల మేరకు టీటీడీ వారు కొంత మొత్తాన్ని కేటాయించి ఒంటిమిట్ట చెరువు కు పూర్తిస్థాయిలో నీరు అందించేందుకు గాను ఒక పూర్తి స్థాయి ఇంజనీరింగ్ నివేదికను ఇప్పటికే తయారు చేయడం జరిగింది. అలాగే ఒంటిమిట్ట చెరువు పూర్తి విస్తీర్ణాన్ని కొలతలు కూడా వేయడం జరిగింది. రబి సీజన్ దాటిపోతే రైతులు పంటలు సాగు చేసుకోలేరని కనుక ఈరబి సీజన్ పూర్తి కాకమునుపే ఒంటిమిట్ట చెరువుకు నీరు నింపాలని వినతి పత్రంలో కోమరా వెంకట నరసయ్య ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన సీఎం వెంటనే చెరుకు నీరు అందించే పని పూర్తి చేయాలని ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు అప్పటికప్పుడు ఆదేశించడం జరిగింది. ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించిన వారిలో ఒంటిమిట్ట మండల టిడిపి నాయకుడు మామిళ్ల ఈశ్వరయ్య ఉన్నారు.

# విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిగా కరీముల్లా



**కడప కలెక్టరేట్ సెప్టెంబర్1 ప్రభాతవార్త:**
విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి కార్యాలయంలో తిరుపతి రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిగా పనిచేయుచున్న కరీముల్లా షరీఫ్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కడప రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఫుల్ అడిషనల్ ఛార్జి అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించడమైనది. ఈ సందర్భంగా పలువురు విజిలెన్స్ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాల నందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఆఫీసు రికార్డులను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.



అవ్వకు పింఛన్ అందజేసి యోగక్షేమాలు తెలుసుకుంటున్న సీఎం

# వినాయక స్వామి కలశం చెంబును దక్కించుకున్న నల్లదేశి జంగమయ్య

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక స్వామి దగ్గర ఉన్న కలశం చెంబు వేలంపాటలో పాల్గొన్న ప్రొద్దుటూరు మండల వైసిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్లదేసి జంగమయ్య ఒక లక్ష 50 వేల రూపాయలకు కలశం చెంబును దక్కించుకున్నారు. గురువారం నిర్వహించిన కలశం చెంబు వేలంపాటలో అత్యధిక మొత్తాన్ని పాడి ఆయన దక్కించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక స్వామి కృపవల్లే కలశం చెంబు తనకు దక్కిందని స్వామి కృప ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి కలశం చెంబును ఊరేగింపుగా తన నివాసానికి తీసుకెళ్లారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**దువ్వూరు సెప్టెంబర్ 01, ప్రభాత వార్త:**
స్థానిక రైతు సేవా కేంద్రం నందు సోమవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయతో వివిధ రకాల పంటలు పండిస్తే మంచి లాభాలు వస్తాయన్నారు. కాషాయము వంటి రకాలను వినియోగించాలన్నారు. ప్రస్తుతం మరి రైతులకు ఏడబ్ల్యూటి ప్రాజెక్టు అనుసంధానంతో నీటిని ఆదా చేసే విధానాన్ని అలాగే తెగుళ్ల అరికట్టి అధిక దిగుబడి సాధించేందుకు రైతులకు అవగాహన కల్పించామన్నారు. ఇందుకు గాను 30 సెంటీమీటర్ల పైపుకు రంధ్రాలు వేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీటివల్ల వరిలో తెగుళ్ల నివారణతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

### నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి




**పులివెందుల, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలిసి పని చేద్దాం అని కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలనీ నియోజక వర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీటెక్ రవి మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికలు, మొన్న జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక గెలవడంతో పులివెందులపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారనీ ప్రజల్లో మార్పు ఉందనీ వై నాట్ పులివెందుల సాధ్యమవుతుంది అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పరని కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారని సీఎం అండదండలు మనకు పుష్కలంగా ఉన్నాయనీ ఎవరు ఆ ధైర్య పడవద్దు అన్నారు. సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా తొండూరు మండల టీడీపీ సీనియర్ నాయకుడు బండి రామసూరా రెడ్డి సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన రామసూరా రెడ్డి మాట్లాడుతూ పార్టీ నా మీద ఉంచిన నమ్మకం వమ్ము చేయకుండా రైతుల అభివృద్ధికి సంక్షేమానికి పాటుపడతానని తెలిపారు. వైస్ చైర్మన్ గా ఓబులేసు తో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అజ్జుగుట్ట రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**దువ్వూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:**



సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణలు అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వివిధ రకాల వినతి పత్రాలను స్వీకరించారు. ముఖ్యంగా రైతులు తమ భూములు ఆన్లైన్ కాలేదని అలాగే రీ సర్వేలో కొలతలు సక్రమంగా వేయలేదని వినతి పత్రాలు అందజేశారు. ఈ సమస్యలను వెంటనే సంబంధించిన అధికారులు పరిష్కరించాలన్నారు. అనంతరం మండల స్థాయి అధికారుల సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందించిన వివిధ రకాల పథకాలను గురించి చర్చించి వాటిని పూర్తి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సుబ్రహ్మణ్యం, శివ ప్రసాద్, ఉపాధి హామీ ఏపిఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ నష్టంపై ఆర్డీ స్పందించాలి.

**మదనపల్లె సెప్టెంబర్ 1 ప్రభాత వార్త**
మదనపల్లి మున్సిపాలిటీలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఆర్థిక నష్టం పైన మున్సిపల్ రీజినల్ డైరెక్టర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్లకు పోస్టు ద్వారా వినతిపత్రాన్ని పంపినట్లు. సిపిఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీలో డైలీ,వీక్లీ గేట్లు కాంట్రాక్టు మార్చి నెలకు ముగిసిందని, ఏప్రిల్ నెల నుండి కొత్త టెండర్లు,కొత్త కాంట్రాక్టర్ రావలసిన నేపథ్యంలో ఐదు నెలలుగా కాంట్రాక్టర్ రాలేదని, కాంట్రాక్టర్ లేకపోవడం వల్ల సచివాలయం అధికారులు నామమాత్రంగా వసూలు చేస్తున్నారని, కాంట్రాక్టర్లు లేకపోవడం వల్ల మదనపల్లి మున్సిపల్ ఖజానాకు నష్టం జరుగుతుందన్నారు. ఈ విషయం పైన మున్సిపల్ అధికారులు,సబ్ కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లామని, అయినా ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఆర్‌డికి, అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కి సిపిఐ నాయకులు వినత పత్రాన్ని పోస్టు ద్వారా పంపించామన్నారు. మదనపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న ఆర్థిక నష్టం పైన మునిసిపల్ రీజనల్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ స్పందించి డైలీ,వీక్లీ గేట్లను రీటెండర్లుకు పిలవాలని, టౌన్ ప్లానింగ్ అధికారిని నియమించాలని, మాస్టర్ ఫ్యాన్ కి విరుద్ధంగా ఏ నిర్మాణాలు కొనసాగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మాధవ, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు హరి కుమార్ పాల్గొన్నారు.








# మంచి ఉపాధ్యాయురాలును సన్మానించిన విద్యార్థులు

**రాజుపాలెం, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయ వృత్తిలో అందరి మన్ననలను పొందిన గుద్దేటి వెంకటసుబ్బమ్మ పదవీ విరమణ పొందిన సందర్భంగా సోమవారం కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు ఆధ్వర్యంలో సాటి అధ్యాపక బృందం సహకారంతో విద్యార్థులు ఆమెకు ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వెంకటసుబ్బమ్మ, ముడియం రామచంద్రారెడ్డి దంపతులను సభా వేదిక పైకి ప్రత్యేకంగా ఆహ్వానించటం. తోటి ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు ఆమె సేవలను కొనియాడి ఘనంగా సన్మానం చేశారు. ఆమె ఉపాధ్యాయ వృత్తిని పుట్టిన ఊరు టంగుటూరు గ్రామంలో ప్రారంభించి 42 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి మెట్టినిల్లు అయినా కొర్రపాడు గ్రామంలో పదవీ విరమణ పొందటం విశేషం. టంగుటూరులో ఒక పాఠశాలకు సొంత స్థలమును ఇవ్వటంతో పాటు, కొర్రపాడు లోని పాఠశాల ప్రహరి గోడ నిర్మాణమునకు తనవంతు సహాయం అందించినది. దీంతో పాటు స్కౌట్ బాయ్స్ కు డ్రమ్ములు, మైక్ సెట్, పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి పదివేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి ప్రతి ఏడాది అందించేవారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే మంచి ఉపాధ్యాయ వృత్తిని తనకు ఎంతో సంతోషాన్ని తెచ్చిందని, దీనికి కన్నతల్లి సహాయ సహకారాలు నేటికీ అందించినందువలననే ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేశానని, తన తల్లి గొప్పతనాన్ని గుర్తు చేసుకుని ఈ సన్మాన కార్యక్రమం లో మొదట నేను తన తల్లిని సన్మానించాలని ఆమె తల్లి సుబ్బమ్మను ప్రత్యేకంగా సన్మానించారు. గ్రామంలోని విద్యార్థులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, ఎంఈఓ లు ప్రసాద్, రామస్వామి రెడ్డి, ప్రిన్సిపల్ జగదీశ్వర్ రెడ్డి, డేవిడ్, శ్యామరాజ్ తోటి ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన సుధాకర్ రెడ్డి

**పీలేరు సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా యమ్. సుధాకర్ రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన కడప ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంపు, కళాశాల అభివద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేశారు. కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్‌కు అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.




స్టాల్స్ లో హార్స్లీ హిల్స్ ఫోటో చిత్ర ప్రదర్శన పరిశీలిస్తున్న సీఎం